క్లుప్తంగా

విద్యుత్ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే చొరవ

చౌటుప్పల్ : విద్యుత్ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం గ్రామంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యుత్ సమస్యలపై కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మున్సిపల్ కమిటీ అధ్యక్షుడు సుర్వి నర్సింహ్మగౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బ్లాక్, మండల అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, దేవేందర్, కౌన్సిలర్లు కొయ్యడ సైదులుగౌడ్, మల్లేష్, వెంకటయ్య, మొగుదాల రమేష్, శ్రీనివాస్‌రెడ్డి, బాల రాజు, హన్నుభాయ్, మురళి పాల్గొన్నారు.

ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

భువనగిరి రూరల్ : మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవాలని జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శిల్పిని అన్నారు. మండలంలోని బొల్లెపల్లి ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకుని వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ యామిని శతి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జ్ఞానేశ్వర్, రమాదేవి, శ్రీనివాసరెడ్డి, పల్లె దావఖాన డాక్టర్లు కొండా మురళి, కాంచన, నిఖిల్, ప్రీతి, విజయ, దుర్గ, దివ్య, విజయ, సిబ్బంది పాల్గొన్నారు.

వయోవృద్ధుల దినోత్సవం

భువనగిరి రూరల్ : మండలంలోని చీమలకొండూర్ గ్రామంలో బిజ్జల లక్ష్మయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ బిజ్జల వెంకటేశం గుప్త, తాజా మాజీ సర్పంచ్ జీలుగు కవిత సతీష్ పవన్, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు బిజ్జల శ్రీనివాస్ గుప్తా, బీసస సంధ్య, నారికడుప నర్సింగరావు, శీల పాండు, చిన్నం శ్రీనివాస్, రాజేష్ పాల్గొన్నారు.

అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన

భువనగిరిటౌన్ : కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో ఖాళీల భర్తీకి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా యాదాద్రి జిల్లాలో 25పోస్టులకు పరీక్షలు ని ర్వహించారు. సోమవారం కలెక్టరేట్‌లో మె రిట్ ప్రాతిపదికన అభ్యర్థుల సర్టిఫికెట్లు ప రిశీ లించారు. వారం రోజుల్లో వారికి నియమకప త్రాలు అందజేయనున్నట్లు అధికారులు తెలిపారు.

ఎంపీ క్యాంపు ఆఫీస్ ఏర్పాటు చేయాలి

భువనగిరి టౌన్ : భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రంలో ఎంపీ క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు సోమవారం ఒక ప్రకటనలో కోరారు. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాల ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, ఎంపీకి చెప్పుకోవాలంటే ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రజలను కలవడానికి క్యాంప్ కార్యాలయం వేదికగా ఉంటుందన్నారు.

టీకాలు వేయించాలి

యాదగిరిగుట్ట: పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలను వేయించాలని జిల్లా చైల్డ్ హెల్త్ అండ్ ఇమ్యూనైజేషన్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రామకృష్ణ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని యాదగిరిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం సమీక్ష సమావేశంలో నిర్వహించారు. ఈ సమావేశంలో వైద్యులు విలియమ్ కేరీ, పావని, ఏఏఎం వైద్యులు, సీహెచ్‌వో, పీహెచ్ఎన్, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

వాటర్‌ప్లాంట్ ప్రారంభం

వలిగొండ : మండలంలోని జాలుకాల్వలో దివీస్ పరిశ్రమ సహకారంతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను సోమవారం మాజీ సర్పంచ్ మద్దెల సందీప్ ప్రారంభించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అపర్ణ, చంద్రారెడ్డి, ఎండీ హుస్సేన్, సాయికృష్ణ పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్ అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మున్సిపాలిటీలో చేపట్టనున్న అభివృద్ధి పనులు, నిధులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర నాయక్, వైస్‌చైర్మన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్లు కొంగరి కృష్ణ, పెద్దల చక్రపాణి, సామల మల్లారెడ్డి, భోగ భానుమతివిష్ణు, అఖిల బలరాం, కోఆప్షన్‌సభ్యుడు జల్ది నర్సింహ, ఏఈ శ్రీరాములు, మేనేజర్ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ధ్యేయం

సంస్థాన్ నారాయణపురం: రైతుల సంక్షేమమే పీఏసీఎస్ ధ్యేయమని పీఏసీఎస్ చైర్మన్ జంగారెడ్డి అన్నారు. సంస్థాన్ నారాయణపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. సమావేశంలో సీఈవో శేఖర్, శంకర్, వెంకటేశం, భిక్షం పాల్గొన్నారు.

పౌర హక్కులు కాపాడాలి

మోత్కూరు : పౌర హక్కులు కాపాడాలని ఎస్సీ, ఎస్టీ జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు దాసరి తిరుమలేష్ అన్నారు. మున్సిపల్ పరిధిలోని కొండగడప గ్రామంలో సోమవారం తహసీల్దార్ డి.రాంప్రసాద్ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్ఐ డి.నాగరాజు, ఎస్సీ బాలికల హాస్టల్ వార్డెన్ రాజాలుబాయి, సుమన్, కౌన్సిలర్ మల్లమ్మ పాల్గొన్నారు.

అడుగడుగునా గుంతలే..!

- రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు
- మరమ్మతులు చేయాలని వేడుకోలు



అంబేద్కర్ విగ్రహం ఎదుట గుంతలమయంగా మారిన రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు





చౌటుప్పల్-వలిగొండ రోడ్డు మార్గంలో ప్రమాదకరంగా ఉన్న గుంతలు

చౌటుప్పల్ : పట్టణంలోని చౌటుప్పల్-వలిగొండ రోడ్డు గుంతలమయంగా మారింది. వేలాది వాహనాల రాకపోకలతో ప్రతినిత్యం రద్దీగా ఉండే ఈ మార్గంలో అడుగ డుగునా గుంతలు ఏర్పడడంతో వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుపై ఏర్పడిన గుంతల కారణంగా నిత్యం ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.

తాళ్లసింగారం క్రాస్‌రోడ్డు వరకు..

చౌటుప్పల్ నుంచి వలిగొండకు వెళ్లే మార్గంలో ప్రధానంగా తాళ్లసింగారం క్రాస్‌రోడ్డు వరకు ఉన్న రోడ్డు అధ్వానంగా తయారైంది. ఈ రోడ్డుపై ప్రతినిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఈ మార్గంలో పరిశ్రమలు ఉండడంతో భారీ లోడు వాహనాలు సైతం తిరుగుతుంటాయి. దీంతో తరచుగా రోడ్డు దెబ్బతింటుంది. అయితే ఏ ప్రాంతాల్లో సమస్య ఉందో ఆయా ప్రాంతాల్లో శాశ్వతమైన పరిష్కారం చూడకుండా తాత్కాలిక మరమ్మతులు చేసి చేతులు దులుపుకుంటుండడంతో సమస్య పునరావృతం అవుతూనే ఉందని పలువురు ఆరోపిస్తున్నారు.

నిత్యం చోటుచేసుకుంటున్న ప్రమాదాలు

ఈ గుంతల రోడ్డుపై నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. దెబ్బతిన్న ప్రాంతాల్లో తాత్కాలికమైన మరమ్మతులు చేస్తుండడంతో వర్షాకాలంలో ఆయా ప్రాంతాల్లో రోడ్డు మళ్లీ దెబ్బతింటుంది. చిన్నచిన్న గుంతలు కాస్తా పెద్దవిగా మారుతున్నాయి. గతేడాది జూన్ నెలలో బాలాజీ దేవాలయం సమీపంలో ఏర్పడిన గుంతలను తప్పించే క్రమంలో చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో జైకేసారం గ్రామానికి చెందిన ఓ యువకుడు దుర్మరణం చెందాడు. ప్రధానంగా హైవే నుంచి కిలోమీటరున్నర దూరం వరకు రాకపోకలు నరకప్రాయంగా మారాయి. రోడ్డు విస్తరణకు నిధులు మంజూరైనందున ఆ పనులు ప్రారంభించి సమస్య పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

ఆలేరు అభివృద్ధికి కృషి చేస్తా : ప్రభుత్వ విప్



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట రూరల్: ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మండలంలోని ధర్మారెడ్డి గూడెం గ్రామంలో నిర్మించిన నూతన పంచాయతీ భవనాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది రోజులుగా కొండ పోచమ్మ, మల్లన్న సాగర్ జలాశయాల నుంచి కాలువల ద్వారా గోదావరి జలాలు వస్తున్నాయన్నారు. గ్రామంలోని డ్రెయినేజీ, సీసీ రోడ్ల సమస్యలను పరిష్కరిస్తానన్నారు. గ్రామ పంచాయతీ భవనానికి స్థలాన్ని ఇచ్చిన దాత శ్రీనివాస్‌రెడ్డిని అభినందించారు. అంతకు ముందు మండలంలోని మల్లాపురం, సైదాపురం గ్రామాల్లోని చెరువులు, కాలువలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య రెడ్డి, మాజీ సర్పంచ్ కలకుంట్ల సరిత, కలకుంట్ల శేఖర్, ఎంపీడీఓ నవీన్ కుమార్, ఎంపీఓ సలీమ్, ఏఓ సుధారాణి, మండల పార్టీ అధ్యక్షులు కానుగు బాలరాజ్ గౌడ్, మదర్ డైరీ డైరెక్టర్ కళ్లెపల్లి శ్రీశైలం, మాజీ ఎంపీటీసీ ఎడ్ల సుగుణ రాంరెడ్డి తదితరులున్నారు.

గిడ్డంగులను రైతులు వినియోగించుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న బి.అనిల్‌కుమార్

మోత్కూరు : గిడ్డంగులను రైతులు వినియోగించుకోవాలని జాతీయ మొక్కల ఆరోగ్య యాజమాన్య సంస్థ ఏడీ డాక్టర్ బి.జ్యోతి అన్నారు. సోమవారం మండలంలోని పాటిమట్ల రైతు వేదికలో జిల్లా ఏరువాక కేంద్రం, వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో గిడ్డంగుల్లో వ్యవసాయ ఉత్పత్తులపై, రుణాల పథకాలపై రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్కెట్‌లో గిట్టుబాటు ధరలు లేనప్పుడు రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను గిడ్డంగుల్లో నిల్వ చేసుకొని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి.అనిల్‌కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం పత్తి పంటలో జాజు రోగం విపరీతంగా వస్తుందని దానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ఏడీఏ డి.పద్మావతి, మండల వ్యవసాయ అధికారి వి.కీర్తి, ఏఈఓలు ముప్పిడి అశోక్‌కుమార్, తుంగ గోపినాథ్, అంబటి వేణు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సాగునీటి కాల్వల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



భీమలింగం కాల్వ కత్వను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి

వలిగొండ : సాగునీటి కాల్వల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని సంగం, ప్రొద్దటూరు, నాతాళ్లగూడెం, వలిగొండ, మల్లెపెల్లి, వెల్వర్తి, వెంకటాపురం, చిత్తాపురం గ్రామాల్లోని భీమలింగం కాల్వ, ధర్మారెడ్డిపల్లె కాల్వ, బునాదిగాని కాల్వలను ఆయన నీటి పారుదల శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఈ ఈ ఖుర్షీద్, డీఈ లు శాంతి, లావణ్య, ఏఈ లు కిరణ్మయి, దివ్య, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, పాశం సత్తిరెడ్డి, తుమ్మల యుగంధర్ రెడ్డి, సామ రాం రెడ్డి, బెలిదే నాగేశ్వర్, పలుసం సతీష్, కుంభం వేంకటపాపి రెడ్డి, బోళ్ల శ్రీనివాస్, బతిని సహదేవ, కౌకల కిష్టయ్య పాల్గొన్నారు.

పీహెచ్‌సీల్లో మెరుగైన వైద్య సేవలందించాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎల్లంకి మహేష్ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఆయనతో పాటు ఏఐవైఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సాయికుమార్ పాల్గొన్నారు.

చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి



మోత్కూరు : సమావేశంలో మాట్లాడుతున్న పాశికంటి లక్ష్మీనర్సయ్య

మోత్కూరు : చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర చేనేత కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి పాశికంటి లక్ష్మీనర్సయ్య డిమాండ్ చేశారు. మోత్కూరు చేనేత పారిశ్రామిక సహకార సంఘం సాధారణ మహా సభను సోమవారం సంఘం అధ్యక్షులు జెల్ది రాములు అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో గుండాల, రహీంఖాన్‌పేట చేనేత సహకార సంఘాల అధ్యక్షుడు దుడుక ఉప్పలయ్య, కొక్కుల సత్యనారాయణ, గంగుల రాములు, చుంచు లక్ష్మయ్య, గంగుల నర్సయ్య, కూరపాటి రాములు, మురళీ, పోచం సాయమ్మ, వంగరి ధనమ్మ, నర్సయ్య, గోపయ్య పాల్గొన్నారు.

చౌటుప్పల్ : చౌటుప్పల్ చేనేత సహకార సంఘం 49వ వార్షిక, 62వ సాధారణ సర్వసభ్య సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. 2023-24 వార్షిక ఆదాయ, వ్యయాలను చదివి వినిపించగా సభ్యులు ఆమోదించారు. సమావేశంలో పర్సన్ ఇన్‌చార్జ్ కందగట్ల భిక్షపతి , మాజీ ఎంపీపీ చిక్కా నర్సింహ, మాజీ మార్కెట్ చైర్మన్ బడుగు మాణిక్యం, సంఘం మాజీ అధ్యక్షులు గోశిక చక్రపాణి, గుర్రం రవీందర్, నర్సింహ్మ, అంజయ్య, గోశిక అంజయ్య, చంద్రకళ, నాగమణి పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్: మండలంలోని కొయ్యలగూడెం గ్రామంలో చేనేత సహకార సంఘం 79వ మహాసభ సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో కొయ్యలగూడెం చేనేత సహకార సంఘం అధ్యక్షుడు గడ్డం జయశంకర్, జెల్లా ఈశ్వరమ్మ, మాచర్ల కృష్ణ, గడ్డం నర్సింహ, సూర్యనారయణ, మధుసూదన్, రమాశంకర్,కొండల్ పాల్గొన్నారు.

డీఎస్సీ ఫలితాల్లో ఉత్తమ ర్యాంకులు



తుప్పతి గిరి



మహేశ్వరి



పొన్నాల శేఖర్

మోత్కూర్ : రాష్ట్ర ప్రభుత్వం సోమవారం విడుదల చేసిన డీఎస్సీ ఫలితాల్లో జిల్లాకు చెందిన పలువురు అభ్యర్థులు ఉత్తమ ర్యాంకులు సాధించారు. అడ్డగూడురు మండలానికి చెందిన తుప్పతి గిరి ఎస్జీటీ విభాగంలో సూర్యాపేట జిల్లా స్థాయిలో 19 ర్యాంకు సాధించారు. బి .మహేశ్వరి ఎస్జీటీవ విభాగంలో యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి 38ర్యాంకు, లక్ష్మీదేవికాల్వకు చెందిన పొన్నాల శేఖర్ ఎస్జీటీ విభాగంలో 81 ర్యాంకు , బి.నాగరాజు ఎస్జీటీలో 3వ ర్యాంకు, జానకీపురం గ్రామానికి చెందిన గొడిశాల నాగరాజు ఎస్జీటీ విభాగంలో 26 ర్యాంకును, ఎన్నారం ఉమేష్ చంద్ర ఎస్జీటీ విభాగంలో జిల్లాస్థాయి 77ర్యాంకు సాంధిచారు.



చంద్రకళ

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రానికి చెందిన గుర్రం చంద్రకళ సోమవారం ప్రకటించిన డీఎస్సీ ఫలితాల్లో ఎస్జీటీలో జిల్లా స్థాయి మొదటి ర్యాంకు సాధించింది. పోర్లగడ్డతండాకు చెందిన ఉదావత్ ఇందిర 10వ ర్యాంకు, మండల కేంద్రానికి చెందిన చిలువేరు మౌనిక 14, బోడ్డుపల్లి మాలతి 66వ ర్యాంకులు సాధించారు.



బుచ్చిరెడ్డి

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని మల్లాపురం గ్రామానికి చెందిన గిరెడ్డి బుచ్చిరెడ్డి సోమవారం విడుదలైన డీఎస్సీ ఫలితాల్లో స్కూల్ అసిస్టెంట్ బయాలజీ విభాగంలో జిల్లా స్థాయిలో రెండవ ర్యాంకును సాధించాడు. కాగా ఇటీవల ప్రకటించిన హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఫలితాల్లో యాదాద్రి జోన్‌స్థాయిలో 11వ ర్యాంకును సాధించాడు. డీఎస్సీ ఫలితాల్లో జిల్లా రెండవ ర్యాంకు సాధించడం పట్ల ఆయన కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

గుండాల : మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన బసవ సాయి శశాంక్ సోమవారం విడుదల చేసిన డీఎస్సీ ఫలితాల్లో స్కూల్ అసిస్టెంట్ సోషల్ విభాగంలో జిల్లాస్థాయి 7వ ర్యాంకు సాధించాడు. అదేవిధంగా గుండాల మండల కేంద్రానికి చెందిన కొడపర్తి వెంకటేశం ఎస్జీటీలో జిల్లా స్థాయి 58వ ర్యాంకు, మాదరబోయిన నవ్య 57వ ర్యాంకు సాధించారు.

పౌష్టికాహారం అందజేయాలి

ఆత్మకూరు(ఎం): పౌష్టికాహారం అందజేయాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వాణి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో జరిగిన అంగన్‌వాడీ కార్యకర్తల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్‌లు శ్రీవాణి, ధనమ్మ, జానకి, అండాలు, మంగమ్మ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సీడీపీఓ రేకల స్వరాజ్యం అన్నారు. మండలంలోని గౌరాయపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్‌లో సోమవారం పోషణ మాసోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ జంగమ్మ, అంగన్‌వాడీ టీచర్ సునీత తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణించాలి

బొమ్మలరామారం : విద్యార్థులు క్రీడల్లో రాణించాలని తహసీల్దార్ శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రీడా పోటీలను సోమవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాజా త్రి విక్రమ్, ఎంఈఓ రోజరాణి, శ్రీహరి, విశ్వరూపం, జహంగీర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

బస్సు సౌకర్యం కల్పించాలి

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని మెహర్‌నగర్ గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యుడు ప్రసాదం విష్ణు అన్నారు. సోమవారం ఆ గ్రామంలో నిర్వహించిన సీపీఎం గ్రామశాఖ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు గ్రామశాఖ నూతన కార్యదర్శిగా అశోక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శివర్గ సభ్యుడు మంచాల మధు, సభ్యులు సిల్వేరు లాలయ్య, కోట రమేశ్, భిక్షపతి పాల్గొన్నారు.

కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

మోటకొండూర్: మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను సోమవారం ఎంఈఓ కేతిరెడ్డి రఘురాంరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చైర్మెన్ శాంతమ్మ, శశిధర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

భూదాన్‌పోచంపల్లి : నూతన ఎంఈఓగా సోమవారం పి. ప్రభాకర్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో ఎంఈఓను సన్మానించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు మణిపాల్‌రెడ్డి, సిరికొండ నర్సింహా రావు, ఎం. అనిత, సత్యనారాయణ, రాజారెడ్డి, వెంకట్‌రెడ్డి, రోహిణి, మధుబాబు, నరేందర్‌రెడ్డి, దానయ్య, రాంమ్మూర్తి పాల్గొన్నారు.

పలువురికి సన్మానం

రామన్నపేట : మండల విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన గవ్వా జ్యోతిని సోమవారం ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయసంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కట్ట మల్లయ్య, కిషన్, రవికుమార్, కుమారస్వామి, సిలువేరు అనిల్‌కుమార్, త్రివేణి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.రామన్నపేట ఎస్టీఓ కార్యాలయంలో విధులు నిర్వహించి ఇటీవల బదిలీపై వెళ్లిన సీనియర్ అకౌంటెంట్ ఆఫీసర్లు సైదులు, ఇబ్రహీంలను సోమవారం వివిధశాఖలకు చెందిన ఉద్యోగులు సన్మానించారు.

విద్యా వలంటీర్‌కు వేతనం అందజేత

మోటకొండూర్: మండలంలోని ముత్తిరెడ్డిగూడెంలో విద్యా వలంటీర్‌కు పనిచేస్తున్న గంధమల్ల మౌనికకు సోమవారం శశిధర్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆరు నెలల వేతనాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ చంద్రకళ వెంకట్‌రెడ్డి, వాకిటి రాంరెడ్డి, గఫర్, సుభద్ర, శాంతమ్మ పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు

రామన్నపేట : మండలంలోని పలు పాఠశాలల్లో సోమవారం టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీటీఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.సతీష్‌కుమార్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్నటువంటి నాలుగు డీఏలను మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిలర్ ఎం.వెంకట్‌రెడ్డి, జిల్లా నాయకులు బి.లింగయ్య, బొక్క వెంకట్‌రెడ్డి బి.శేఖర్ పలువురు ఉపాధ్యాయులు తదతరులు పాల్గొన్నారు.

రైతులందరికీ రుణమాఫీ చేయాలని ధర్నా



రైతు ధర్నాలో పాల్గొని మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట : ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రైతులందరికీ రుణమాఫీ చేయాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య డిమాండ్ చేశారు. రామన్నపేట మండల కేంద్రంలో సోమవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతు ధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రైతులు ఎలాంటి ఇబ్బందులు పడలేదన్నారు. హామీలు అమలు చేయలేక కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా పేరుతో డ్రామాలు ఆడుతుందని ఆరోపించారు. హామీల అమలు కోసం ప్రజలు ప్రభుత్వాన్ని నిలదీయాలని పిలుపునిచ్చారు. అధికారపార్టీ నాయకుల బెదిరింపులకు పోలీసు కేసులకు భయపడేది లేదన్నారు. అనంతరం పలువురు బీఆర్ఎస్ నాయకులతో కలిసి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధానకార్యదర్శి పోచబోయిన మల్లేశం మాజీ సర్పంచ్‌లు ఎడ్ల మహేందర్‌రెడ్డి, బందెల యాదయ్య, బత్తుల శంకరయ్య, మాజీ ఎంపీటీసీలు వేమవరపు సుధీర్ బాబు, గొరిగె నర్సింహ, సాల్వేరు అశోక్, దోమల సతీష్, నాయకులు బందెల రాములు, బొక్క మాధవరెడ్డి, కమ్మంపాటి శ్రీనివాస్, మిర్యాల మల్లేశం, బద్దుల ఉమారమేష్, బత్తుల వెంకటేశం, కూనూరు ముత్తయ్య, కన్నెబోయిన బలరాం, గ్రామ శాఖల అధ్యక్షులు గర్దాసు విక్రం, బండ శ్రీనివాస్‌రెడ్డి, పున్న వెంకటేశం, బుర్ర శ్రీశైలం, పైళ్ల ప్రతాప్‌రెడ్డి, పి.వీరస్వామి, జాడ సంతోష్, గుండాల రాంబాబు, మామిండ్ల అశోక్, మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, ఆవుల నరేందర్ పాల్గొన్నారు.

పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు సన్మానం

మోత్కూరు : మోత్కూరు ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు మందడి రాంరెడ్డి ఉద్యోగ విరమణ అభినందన సభను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఐఆర్ఎస్ రిటైర్డ్ అధికారి తీపిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడిషనల్ పోలీస్ సూపరింటెండెంట్ యానాల ముత్యంరెడ్డి, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ గుర్రం లక్ష్మీనర్సింహ్మారెడ్డి, పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి, సినీ గేయరచయిత అభినయ శ్రీనివాస్, రిటైర్డ్ ఏసీపీ బొట్టు కృష్ణయ్య, ముక్కెర్ల యాదయ్య, మెతుకు సైదులు, వెంకటయ్య, సత్తయ్య, జె.సత్తయ్య, అండెం వెంకట్‌రెడ్డి, .రెహమాన్‌అలీ, ఉపాధ్యాయులు అరవింద రాయుడు, రాంప్రసాద్, అంజయ్య త దితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్: మండలంలోని తహసీల్దార్ కార్యాయంలో అటెండర్‌గా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన నరసింహను సోమవారం తహసీల్దార్ శాంతి లాల్, పలువురు ఉద్యోగులు సన్మానించారు. అనంతరం తహసీల్దార్ శాంతి లాల్ ఆయన వాహనంలో నరసింహను ఎక్కించుకుని ఇంటి వద్ద దించారు. ఈ కార్యక్రమంలో డీటీ సురేష్, ఆర్ఐ రామారావు, సీనియర్ అసిస్టెంట్ ప్రదీప్, కృష్ణవేణి, సంతోష, శ్రీకాంత్, గోపాల్, గణేష్, రాజు పాల్గొన్నారు.

కోతుల బెడద అరికట్టాలి

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలో కోతుల బెడదను నిర్మూలించాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య, మున్సిపల్ శాఖ అధ్యక్షుడు పోచం సోమయ్య, గౌరు శ్రీనివాస్, ఏనుగు జితేందర్‌రెడ్డి, చేకూరి మల్లేష్, నల్ల మాశిరెడ్డి, ఎడ్ల రాము, సత్యనారాయణ, కడమంచి సైదులు, నరేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదం

భువనగిరి రూరల్ : నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదపడుతాయని తహసీల్దార్ అంజిరెడ్డి, రూరల్ ఎస్ఐ వి.సంతోష్ కుమార్ అన్నారు. మండలంలోని నందనంలో పౌర హక్కుల ది నోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, గణేష్, నాగెల్లి రమేష్ గౌడ్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

భవిత కేంద్రంలో ఫిజియోథెరపీ శిబిరం

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని భవిత కేంద్రంలో సోమవారం ఫిజియోథెరపీ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా థెరపీ నిపుణుడు పిల్లలకు థెరపిలోని టెక్నిక్‌ను చేసి చూపించారు. కార్యక్రమంలో ఎంఈఓ ప్రభాకర్, ఉపాధ్యాయులు రాంమ్మూర్తి, సత్యనారాయణ, ఫిజియోథెరపి డాక్టర్ ప్రవీణ్‌కుమార్, ఐఈఆర్పీలు సుధామణి, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత ప్రతిఒక్కరి బాధ్యత



భువనగిరిటౌన్: చెత్తను ఊడ్చుతున్న మున్సిపల్ కమిషనర్, సిబ్బంది

భువనగిరిటౌన్ : పరిసరాల పరిశుభ్రత ప్రతిఒక్కరి బాధ్యత అని మున్సిపల్ కమిషనర్ పి. రామాంజుల రెడ్డి అన్నారు. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా సోమవారం మున్సిపాలిటీ కార్యాలయ పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో పలు వార్డుల్లో ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పంగరెక్కల స్వామి, ఉదరి లక్ష్మిసతీష్, జనగాం కవిత నర్సింహాచారి, గోమారి సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సురేశ్‌రెడ్డి అన్నారు. సోమవారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, 2 ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్లు సాయివర్ధన్, జ్యోతి, అధ్యాపకులు హరిప్రసాద్, తులసి, వెంకటేశ్వరరావు, రాజేశ్వరమ్మ, శివశంకర్, వెంకట్‌రెడ్డి, సంతోష్‌కుమార్, వెంకటేష్, చందన, శ్రీదేవి, మంజుల పలువురు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ తీగలు ఏర్పాటు చేయాలి



విద్యుత్ శాఖ అధికారికి వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

భువనగిరి : పట్టణ కేంద్రంలో చేపట్టిన రోడ్డు విస్తరణలో భాగంగా ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలకు విద్యుత్ తీగలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రిన్స్ చౌరస్తా వద్ద రాస్తారోకో నిర్వహించారు. అనంతరం విద్యుత్ ఎస్ఈ కార్యాలయ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా మాజీ కో ఆర్డినేటర్ కోల్పుల అమరేందర్, పార్టీ పట్టణ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఏవీ కిరణ్‌కుమార్, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి,కౌన్సిలర్లు అజీమొద్దీన్, దిడ్డికాడి భగత్,నాయకులు మహేష్, తుమ్మల పాండు, భిక్షపతి, తాడెం రాజశేఖర్, ఇస్మాయిల్, సుభాష్, శివ పలువురు నాయకులు తదతరులు పాల్గొన్నారు.

మోత్కూరును రెవెన్యూ డివిజన్ చేయాలని వినతి

మోత్కూరు : మోత్కూరును అసెంబ్లీ నియోజకవర్గంగా, రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ డి.రాంప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య, పట్టణ శాఖ అధ్యక్షుడు పోచం సోమయ్య, గౌరు శ్రీనివాస్, ఏనుగు జితేందర్‌రెడ్డి, చేకూరి మల్లేష్, నల్ల మాశిరెడ్డి, ఎడ్ల రాము, సత్యనారాయణ, సైదులు, నరేష్, శ్రీను పాల్గొన్నారు.